కేంద్రం-ఏపీ జలకాలాట!

- గోదావరి తరలింపునకు రంగంలోకి మోదీ సర్కార్!
- పోలవరంపై 28న నలుగురు సీఎంలతో సమావేశం
- శరవేగంగా పోలవరం పూర్తికి ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మే 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణను ఎండబెట్టి... గోదావరిని కొల్లగొట్టే కుట్ర మరింత శరవేగంగా అమలవుతున్నది. ప్రాణహిత జలాలను తెలంగాణకు దక్కకుండా ఇటు రాయలసీమ... అటు తమిళనాడుకు తన్నుకుపోయే ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసేందుకు ఏకంగా కేంద్రమే రంగంలోకి దిగింది. చరిత్రలో ఎన్నడూలేని విధంగా సాక్షాత్తు ప్రధానమంత్రే ఒక సాగునీటి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తున్నది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జాతీయ హోదా ఇచ్చిన పోలవరం ప్రాజెక్టుకు పొరుగు రాష్ట్రాల నుంచి ఎదురవుతున్న చిక్కుముళ్లను విప్పేందుకు ఈ నెల 28వ తేదీన పీఎం మోదీ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సీఎంలు పాల్గొనున్న సమావేశంలో పోలవరానికి పొరుగు రాష్ట్రాల ద్వారా ఉన్న అడ్డంకులను తొలగించే అంశాలను మాత్రమే ఎజెండాగా చేర్చారు తప్ప ఆ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు దక్కాల్సిన కృష్ణాజలాల వాటా, ఇతర సమస్యలను పొందుపర్చలేదు. అదే ఏపీ విభజనట్టంలో తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ.. పన్నెండేండ్లపాటు దానిని పట్టించుకోని మోదీ సర్కార్ కనీసం ఈ సమావేశంలో ప్రస్తావించేలా కనిపించడం లేదు. కేవలం పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి, చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టును చేపట్టడంతోపాటు దాని కొనసాగింపుగా కావేరి వరకు గోదావరి జలాల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలనే లక్ష్యంతో ముందుకుపోతున్నట్టు అర్థమవుతున్నది. తెలంగాణ ప్రయోజనాలకు గండికొట్టే ఈ ప్రాజెక్టును నిరుడు పార్లమెంటు ఎన్నికలకు ముందే చేపట్టాలనుకున్నా.. బీఆర్ఎస్ గళం విప్పడంతో తాత్కాలికంగా వాయిదా వేశారు. కానీ వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎట్టి పరిస్థితుల్లోనూ కావేరికి గోదావరిజలాల తరలింపును ముందుకు తీసుకుపోవాలనే దూకుడును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కనబరుస్తున్నది. వర్షాలు మొదలైన దరిమిలా వచ్చే ఏడాది వరకు మేడిగడ్డ పునరుద్ధరణ అనేది అసాధ్యమైనందున ఈ లోపే గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. దీంతో ఒకవైపు తెలంగాణలో మేడిగడ్డ పునరుద్ధరణ లేకుండా గోదావరిజలాల వినియోగం తగ్గుముఖం పట్టగా... అదే సమయంలో కేంద్రం అనుమతితో దిగువన బనకచర్ల, కావేరి అనుసంధాన ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ వేయాలంటూ చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న దరిమిలా ట్రిబ్యునల్ ముందు కాళేశ్వరం పక్కకుపోయి.. బనకచర్ల, కావేరి అనుసంధాన ప్రాజెక్టులకు అధికారిక కేటాయింపులు జరిగే ప్రమాదం పొంచి ఉన్నదని తెలంగాణ సాగునీటి రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏకంగా ప్రధానే రంగంలోకి..!

ఒక రాష్ట్రానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయడమే ప్రధాన ఎజెండాగా ప్రధాని సమావేశాన్ని నిర్వహించడమంటే దాని వెనుక పెద్ద మతలబే దాగి ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలవరం ప్రాజెక్టుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 28న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు. దీనిపై ఇప్పటికే ఎజెండా అంశాలతో సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారికంగా సమాచారం అందింది. నాలుగు రాష్ట్రాల సీఎంలు పాల్గొనే ఈ సమావేశంలో మొత్తంగా 5 ఎజెండా అంశాలు చేర్చారు. అందులో 4 కేంద్రప్రభుత్వ పథకాల అమలుపై ఉన్నాయి. మొదటి ఎజెండా అంశంగా ఏపీలోని పోలవరం సాగునీటి ప్రాజెక్టును ఎంపిక చేయడమంటే ఆ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రధాని ఎంత చొరవ చూపుతున్నారనేది అర్థం చేసుకోవచ్చు. ప్రధానిస్థాయిలో కేవలం ఒక్క సాగునీటి ప్రాజెక్టుపై 4 రాష్ట్రాల సీఎంలతో సమీక్ష నిర్వహించడమనేది చరిత్రలో బహుశా ఇదే తొలిసారి అని నిపుణులు చెప్తున్నారు. కేంద్రం ఈస్థాయిలో దృష్టిపెట్టడమంటే ఆ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి విస్పష్టంగా సాంకేతాలు ఇస్తున్నట్టేనని వారు అభిప్రాయపడుతున్నారు. పన్నెండు ఏండ్లలో ప్రధాని మోదీ ఒకే ఇరిగేషన్ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని సాగునీటివర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రధాని తరచూ నిర్వహించే 'ప్రగతి' సమావేశాల్లో ప్రధానంగా రీజియన్ పరిధిని ప్రామాణికంగా తీసుకుంటారు. అత్యవసర అంశాలు తెరపైకి వచ్చినప్పుడు దానిపై ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తారు. కానీ ఈ నెల 28న జరగనున్న సమావేశంలో కేవలం ఒక రాష్ట్రానికి చెందిన ఒక ప్రాజెక్టును ఎజెండాగా ఎంచుకోవడం వెనక ఏపీతోపాటు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి బహుళ ప్రయోజనాలు దాగి ఉన్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే ఈ పరిణామం తెలంగాణపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనే అంశాన్ని మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంగానీ.. తెలంగాణలోని బీజేపీ ఎంపీలుగానీ పట్టించుకునే పరిస్థితుల్లో లేకపోవడం దురదృష్టకరమని వారు అభిప్రాయపడుతున్నారు.

ఏడాదిలో పట్టాలెక్కనున్న బనకచర్ల-కావేరి

ఒక్కసారి పోలవరం ప్రాజెక్టులో నీటి నిల్వకు మార్గం సుగమమైందంటే.. 365 రోజులపాటు నీటి లభ్యతకు అవకాశం ఉంటుంది. ఈ నిల్వను వనరుగా చూపి అక్కడి నుంచి మరిన్ని ప్రాజెక్టుల ద్వారా గోదావరిజలాల తరలింపు అనేది చేపట్టేందుకు సాంకేతికంగా వీలవుతుంది. అందుకే పోలవరం ప్రాజెక్టులో నీటి నిల్వను చేపట్టేందుకు కేంద్రమే రంగంలోకి దిగింది. ఇప్పటికే చంద్రబాబు బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు డీపీఆర్‌ను సైతం పూర్తిచేయడం.. రూ.3వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలపడంతో గోదావరి-కృష్ణా-పెన్నా అనుసంధాన ప్రాజెక్టు రూపంలో జాతీయ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్నది. ఈ ప్రాజెక్టులో ఒక్క అడుగు ముందుకుపడిన వెంటనే.. మరో అడుగు వేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఎలాగూ గోదావరి-కృష్ణా-పెన్నా ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ చేపడుతున్నందున, పెన్నా నుంచి కావేరికి గోదావరిజలాల ప్రాజెక్టును తాము చేపడతామంటూ కేంద్రం ప్రకటించే అవకాశముంది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు పది నెలలకు పైగా సమయం ఉన్నందున ఈలోగా డీపీఆర్.. అనుమతుల ప్రక్రియలన్నీ పూర్తిచేసి శంకుస్థాపన చేసినట్లయితే.. తమిళనాట కావేరికి గోదావరిని తీసుకువస్తున్నామనే ప్రచారాన్ని ఎన్నికల్లో హోరెత్తించేందుకు బీజేపీకి అవకాశం దొరుకుతుంది. అయితే ఇవన్నీ రాజకీయంగా ఒక ఎత్తయితే.. గోదావరి-కృష్ణా-పెన్నా-కావేరీ అనుసంధాన ప్రాజెక్టులకు కేంద్రమే నిధులు ఇవ్వనున్నందున అవి జాతీయ ప్రాజెక్టులుగా చెలామణిలోకి వస్తాయి. దీంతో గోదావరి ట్రిబ్యునల్ కొత్తగా ఏర్పడితే దానిముందు 'ముందొచ్చిన చెవుల కన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి' అన్నట్టు నీటి కేటాయింపుల్లో మన కాళేశ్వరం కంటే ముందుగానే ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం పెరుగుతుంది. అప్పుడు తెలంగాణ నోట్లో మట్టి పడినట్టేనని సాగునీటి రంగ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

120 టీఎంసీల నిల్వకు వడివడిగా అడుగులు

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం మేరకు జాతీయ హోదా ఇచ్చిన ప్రాజెక్టుపై ప్రధాని సమీక్షించడం ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే అదే చట్టంలో తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుకు సైతం జాతీయ హోదా ఇవ్వాలనే ప్రతిపాదన ఉందనే వాస్తవాన్ని మాత్రం 12 ఏండ్లుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విస్మరిస్తూ వస్తున్నది. ఇప్పుడు హడావుడిగా పోలవరంలో 120 టీఎంసీల నీటిని నిల్వ చేసే బృహత్తర బాధ్యతను ఏపీతోపాటు కేంద్రం కూడా తన భుజాన వేసుకున్నదని ఇంజినీరింగ్ వర్గాలు చెప్తున్నాయి. పోలవరంలో పూర్తిస్థాయి నిల్వ 194 టీఎంసీలు (150 అడుగుల ఎఫ్ఆర్ఎల్) కాగా... కనీస నీటి సేకరణస్థాయి (ఎండీడీఎల్)లో 120 టీఎంసీలు (141.35 అడుగులు) నిల్వ చేసుకోవచ్చు. అందుకే ఇప్పుడు ఎండీడీఎల్ స్థాయిలో నీటిని నిల్వ చేసుకునేందుకు ఉన్న అడ్డంకులను తొలగించడమే ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ లక్ష్యంగా తెలుస్తున్నది. దీనికితోడు చంద్రబాబు డెడ్‌స్టోరేజీ (135 అడుగులు-74 టీఎంసీల నిల్వ) నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునేందుకు పోలవరం లిఫ్టులను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో పోలవరం సత్వరమే పూర్తి చేసి 120 టీఎంసీలను నిల్వ చేయడం ద్వారా ఏపీ ప్రయోజనాలు నెరవేరుతాయి. ఎగువన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మేడిగడ్డకు మరమ్మతులు చేయకపోవడంతో ఏడాదిపాటు ప్రాణహిత నుంచి వచ్చే ఇన్‌ఫ్లోలు నేరుగా పోలవరానికి చేరుతాయి. కేంద్రం, ఏపీ ప్రభుత్వాలు తెలంగాణ గడ్డపై ప్రాణహితజలాల వినియోగం లేదనే వివరాల్ని నదుల అనుసంధాన ప్రాజెక్టుల డీపీఆర్‌లలో అస్త్రంగా మలచుకునే అవకాశముంటుందని సాగునీటి రంగ నిపుణుడు ఒకరు తెరవెనక కుట్రను విశ్లేషించారు.

ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య

అలంపూర్ చౌరస్తా, మే 21: ఉద్యోగం రాలేదని ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాల సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ అశోక్ కథనం ప్రకారం.. వనపర్తి పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన నీతుల భరత్‌కుమార్ (22)కు ఉద్యోగం దొరకకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది బుధవారం మానవపాడు నుంచి ఇటిక్యాలకు వెళ్లే దారిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెల్లడించారు.

పంచాయతీలకు 153 కోట్లు

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): గ్రామ పంచాయతీల్లో ఉన్న పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.153 కోట్లు విడుదల చేసింది. రూ.10 లక్షలలోపు పెండింగ్‌లో ఉన్న 9,990 బిల్లులు క్లియర్ చేసినట్టు ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

GMR HYDERABAD AIR CARGO
(A Division of GMR Air Cargo and Aerospace Engineering Limited)
Air Cargo Terminal, Rajiv Gandhi International Airport(RGIA), Shamshabad, Hyderabad-500108.

IMPORT CARGO E-AUCTION

This notice is for auction of Uncleared Import Cargo at **Air Cargo Complex, RGIA**, Shamshabad, through e-Auction by MSTC LTD. (A Govt. of India Enterprise) under E.A.No:9236.
Note: Re-Auction of Rejected lots will be communicated in MSTC website, Bidders are advised to keep checking website for Auction Dates. Visit
www.mstcindia.co.in
www.mstcecommerce.com
Contact: Smt. Suraiya R Shaik, (Manager-MSTC), 7406047869, 040-23301079 for further details
Sd/- AGM-Quality & Compliance.

MALLA REDDY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous Institution – UGC, Govt.of India)
(Accredited by NBA (Tier-1) & NAAC 'A' Grade and ISO 9001:2015 Certified Institution)
Maisammaguda, Dhulapally, Kompally, Secunderabad– 500 100
Ph: 7331174270/9348161220/7337326760; Email ID: mrcetcareer@gmail.com, www.mrcet.ac.in

FACULTY RECRUITMENT: WALK-IN-INTERVIEWS

PROFESSOR / ASSOC. PROFESSOR / ASST. PROFESSOR
Aeronautical / Mechanical Engineering: PHD/M.TECH with experience
Qualification & Salary: As per UGC/AICTE Norms
Date: 22.05.2025 & 23.05.2025
Timing:10.00 am onwards
Venue: MRCET Autonomous Campus
Principal

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

కాళేశ్వరం అద్భుతం: సుప్రీం

మొదటిపేజీ తరువాయి...

సరికాదంటూ పరోక్షంగా మొట్టికాయలు వేసింది. తెలంగాణ సాగు చిత్రాన్ని ఎలా మార్చిందో వివరిస్తూ కాళేశ్వరానికి కితాబిచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ద్విసభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాళేశ్వరం వంటి ప్రాజెక్టు నిర్మించారని, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగా వేలాది ఎకరాల్లో పరిసాగు జరుగుతున్నదని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'ఏదో ఒక సాకు చూపుతూ ఉద్దేశ పూర్వకంగా పిటిషన్లు దాఖలు చేయడం సరికాదు. విస్తృత ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వాలు కొన్ని ప్రాజెక్టులు చేపడుతాయి. అందులో భాగంగానే తెలంగాణలో కొన్ని ప్రాజెక్టులు నిర్మించారు. దీనివల్ల వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. తెలంగాణ వరిధాన్యం సాగులో ఎంతో పురోభివృద్ధిని సాధించింది' అని జస్టిస్ శర్మ పేర్కొన్నారు.

పాలమూరుపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదు

కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన మరో భారీ నీటిపారుదల పథకం.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. అవినీతి జరిగినట్టు ఎక్కడా ఆధారాల్లేవంటూ రాష్ట్ర హైకోర్టు గతంలో వెలువరించిన తీర్పును పునరుద్ఘాటించింది. ప్రజాప్రయోజనాల వ్యాజ్యాల పేరిట అర్థరహిత ఆరోపణలతో దాఖలయ్యే పిటిషన్లను విచారించలేమని స్పష్టంచేసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలు జరిగాయని, సీబీఐతో దర్యాప్తు చేయించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ అనంతరం హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఐదేండ్లుగా విచారణ కొనసాగుతున్నది. బుధవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం హైకోర్టు తీర్పుపై జోక్యానికి నిరాకరించింది. నాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.అంతకుముందు ధర్మాసనం ఎదుట పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ వాదనలు వినిపించారు. ప్రాజెక్టుపై పిటిషన్‌దారు చేస్తున్న ఆరోపణలను వివరించే ప్రయత్నం చేశారు. ప్రాజెక్టు పనులను నిర్వహించిన మేఘా కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ ఆ ఆరోపణలను తోసిపుచ్చారు. ఇప్పటికే పాలమూరు-రంగారెడ్డిపై దాఖలైన నాలుగు పిటిషన్లను తెలంగాణ హైకోర్టు విచారించిందని, సుదీర్ఘ వాదనల తర్వాత అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి న్యాయస్థానం వాటిని కొట్టివేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఎటువంటి అవకతవకలు జరగలేదని సీఈసీ నివేదికలోనూ తేలిందని గుర్తుచేశారు. ఒకటీ రెండు పత్రాలను చూపుతూ ఉద్దేశపూర్వకంగానే పిటిషన్లు దాఖలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా.. పిటిషనర్ ఆరోపిస్తున్నట్టు బీహెచ్ఈఎల్ వంటి కీలక భాగస్వామి ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ద్విసభ్య ధర్మాసనం నాగం జనార్దన్‌రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తున్నట్టు తీర్పునిచ్చింది. 'పాలమూరు-రంగారెడ్డిపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదు. సుదీర్ఘ విచారణ తర్వాతే నాలుగు పిటిషన్లపై హైకోర్టు తీర్పును వెలువరించింది. ప్రాజెక్టు పనుల్లో అవినీతి జరిగినట్టు అందులో ఎక్కడా చెప్పలేదు. హైకోర్టు తీర్పుతో ఏకీభవిస్తున్నం. అందులో జోక్యం చేసుకోవడానికి ఏమీలేదు. దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించలేం' అని జస్టిస్ నాగరత్న స్పష్టంచేశారు. ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ ప్రజాప్రయోజన వ్యాజ్యాల పేరిట ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా వేలాది ఎకరాల్లో పరిసాగు జరుగుతున్నదని, సాగులో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధిని సాధించిన విషయాన్ని గుర్తించాలని వ్యాఖ్యానించారు.

ఐఏఎస్‌ల బదిలీలకు బ్రేక్ ఎందుకు?

- ఈ నెల మొదట్లో బదిలీలంటూ సర్కార్ సంకేతాలు
- కొత్త సీఎస్ రాకతో కలెక్టర్ల బదిలీ తథ్యమనే చర్చ
- మూలనపడ్డ జాబితా.. పత్తాలేని బదిలీలు
- సీఎం, మంత్రుల మధ్య అగాధంతో బదిలీలకు బ్రేక్?

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): గత నెల 27న ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ నెల మొదట్లోనే మరి కొంతమంది కార్యదర్శులతోపాటు జిల్లా కలెక్టర్ల బదిలీలు కూడా ఉంటాయనే సంకేతాలను ప్రభుత్వం ఇచ్చింది. దీనికి సంబంధించి బదిలీల జాబితా కూడా సిద్ధమైందనే ప్రచారం జరిగింది. కొత్త సీఎస్ రాకతో అన్ని స్థాయుల్లోని ఐఏఎస్‌ల బదిలీ లాంఛనమే అన్న చర్చ జరిగింది. అయితే తెర వెనుక ఏం జరిగిందో ఏమో గానీ ఐఏఎస్‌ల బదిలీలకు బ్రేక్ పడింది.

సీఎం జాబితా... మంత్రుల అభ్యంతరం

సీఎం, మంత్రుల మధ్య నెలకొన్న అగాధమే ఐఏఎస్ అధికారుల బదిలీ ఆగిపోవడానికి కారణమనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే సీఎం, మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలకు ఈ బదిలీల జాబితా ఆజ్యం పోసిందనే చర్చ జరుగుతున్నది. వాస్తవానికి పలు శాఖల కార్యదర్శులతోపాటు జిల్లా కలెక్టర్ల బదిలీలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ఓ జాబితాను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇక్కడే అసలు కథ మొదలైందనే చర్చ జరుగుతున్నది. మంత్రులతోపాటు కీలక నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండానే సీఎం రేవంత్‌రెడ్డి జాబితాను రూపొందించినట్టు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. మంత్రులు, ఇతర కీలక నేతలు ప్రతిపాదించిన పేర్లను పూర్తిగా పక్కకు పెట్టినట్టు తెలిసింది. అయితే ఈ జాబితాలోని పేర్లు బయటికి రావడంతో మంత్రులు తీవ్ర ఆభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ జాబితానే ఫైనల్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.

అసలు మేం మంత్రులమేనా..?

మంత్రులకు తెలియకుండా, వారికి సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల కార్యదర్శులను, ఇతర అధికారులను మార్చే ప్రక్రియకు సీఎం శ్రీకారం చుట్టినట్టు తెలిసింది. దీంతోపాటు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాల కలెక్టర్లను మార్చాలనీ సీఎం నిర్ణయించినట్టు సమాచారం. మేం మంత్రులమేనా? అన్నీ సీఎం చేసుకుంటే.. ఇక మేమెందుకు అంటూ మంత్రులు వ్యాఖ్యానించినట్టు చెప్పుకుంటున్నారు.

పాలనా వ్యవస్థ చేజారుతుందనే భయమా..?

బదిలీలపై ముందుకు వెళితే గొయ్యి వెనక్కి వెళితే నుయ్యి అన్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి తయారైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రులు సూచించిన పేర్లతో బదిలీలు చేస్తే పాలనా వ్యవస్థ తన చేజారిపోతుందమోనని సీఎం ఆందోళన చెందుతున్నట్టు తెలిసింది. సదరు అధికారులు తన మాట కాకుండా మంత్రుల మాటకే అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంటుందని, అప్పుడు ఎక్కువ ఇబ్బంది ఏర్పడుతుందనే ఆలోచనలో రేవంత్ ఉన్నట్టు సమాచారం.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2025-26 NOTICE FOR PRIVATE SALE OF GOLD 21/05/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-06-2025 as shown below:

Br. Hyderabad: Ground Floor, Opp. Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad-500 001,Telangana, Ph: 040-23205381 :-
11246400038408,11246900005337,11246400033391,11246400027237,11246500001520,11246500001454,11246400034183,11246400035016,11246400032914,
11246400038572,11246400040891,11246400040628,11246100065065,11246400027773,11246100065222,11246500001736,11246100065073,11246400033029,
11246100065230,11246400040362,11246400029043,11246400036485,11246400029647,11246400040404,11246400040651,11246400039976,11246400030876,
11246100064795,11246500002213,11246400040388,11246900003811,11246100066329,11246400039190,11246800000362,11246900003829,11246400024465,
11246100064720,11246400012346,11246400031874,11246400033417,11246100066493,11246400012676,11246100066840,11246400038853,11246100066600,
11246400022204,11246400039844,11246400038630,11246100066667,11246400024838,11246400040834,11246400040818,11246400040966,11246400028904,
11246400040156,11246400036345,11246400038978,11246400035982,11246900004819,11246400033490,11246400039919,11246400040552,11246900005048,
11246900003696,11246100065057,11246400040586,11246900005162,11246900003704,11246400036238,11246400040289,11246900005170,11246400040396,
11246400035198,11246400040297,11246900005188,11246400040842,11246400037855,11246900004702,11246900005295,11246400031783,11246400037863.

Br. Hyderabad/Malakpet : Ground Floor, DNO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad, Telangana- 500 036, Ph no. 24540000 :- 18266400018880.

Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram, Telangana- 500 070, Ph no. 9160414430 :- 19436100055941,19436100058184,19436400060187,19436400049941,19436100056626,19436100058549,
19436400061300,19436400053224,19436100057632,19436100058572,19436400061623,19436400056888,19436100058135,19436400059072,19436400061672,
19436400057159,19436400057167,19436400057902,19436400058686,19436500012880,19436400057456,19436400058215,19436400058710,19436500013086,
19436400057811,19436400058553,19436500012526,19436500013367,19436500013375,19436500013797,19436500013813.

Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad- 500 089 :- 23256500001434,23896400014688,23256100009274,23256500001608,23896400014415,23256400012135,
23256500001582,23256400015526,23256400012663,23256500001194,23256400015682,23256500001350,23256500001236,23256400015583,23256400012937,
23256500001541,23256400015674,23256100008755,23256400013380,23256400015773,23256400013174,23256400010832,23256400014735,23896100007255,
23256400010709,23256400014685,23256400011640,23256400012275,23256400012978,23256400013513,23256400012341,23256900000846,23256100008862,
23256400010394,23256400013604,23256400013554.

Br. Hyderabad / Gachibowli: G1, Plot No 63, Sy No: 103/1, 105 and 10, Jayabheri Enclave, Gachibowli Village, Serilingampally Mandal, Hyderabad, Telangana,- 500 032 :- 23786400002793,23786400002520,23786400002512,23786400002538,23786400002942,23786400002918.

Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam, Telangana- 507 002, Ph No. 08742228800 :-
23036400055585,23036100004032,23036100001939,23036400030729,23036400045693,23036400061419,23036400044456,23036100002879,23036400037237,
23036400044472,23036400058563,23036400058001,23036400044498,23036400057540,23036400032790,23036400030901,23036400057615,23036400058100,
23036400044282,23036400057623,23036400058118,23036400044290,23036400057664,23036400059520,23036400056963,23036400062466,23036400058316,
23036400057318,23036100001111,23036400052806,23036400057326,23036400061054,23036400059074,23036400058449.

Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :-
23086400013464,23085600000230,23086400023083,23085600000263,23086400012862,23086400024313,23086400017838,23086400020477,23086400019339,
23086400019123,23086400021715,23086400023190.

Br. L. B. Nagar: Plot No. 142/A, SBH Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, Rangareddi, Telangana- 500 074, Ph no. 04024037333 :- 16726400027803,16726400038826,16726400033819,16726400033579,16726400037448,16726400028777,16726400039634,
16726100095589,16726400040012,16726400041812,16726100095878,16726400035319,16726400020873,16726400019131,16726400041770,16726400041846,
16726400038719,16726400041135,16726400038529,16726400039311,16726400041150,16726400042315,16726100096058,16726400042224,16726400041903,
16726100094053,16726400031425,16726400040913,16726100095795,16726400037463,16726400040335,16726400039386,16726400039287,16726400042752,
16726900000680,16726100094582,16726400041242,16726400036929,16726400037703.

Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527 :-
16026100194841,16026300049308,16026400076979,16026500014003,16026100195814,16026300049779,16026400080047,16026500014078,16026100196234,
16026300053102,16026400080955,16026500014193,16026100199436,16026300054449,16026400082795,16026500014375,16026100199758,16